
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 13 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :10

### ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా అధికారులు
## పరిశోధనలు కొనసాగించాలి

- రాళ్లు ఉన్న భూములలో కుంకుడు పంటను ప్రోత్సహించాలి
- నర్సరీ పెంచేందుకుగాను 25 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి



వివరాలు 7లో..






## ఒత్తిడికి చెక్...
# టెలిమానస్

- అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్
- ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం
- మానసిక నిపుణులతో సలహాలు
- జిల్లాలో ఇంటర్ పరీక్షలు రాయనున్న 33వేల మంది విద్యార్థులు
- ఉత్తమ ఫలితాల సాధనకు దోహదం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
ఇంటర్ విద్యార్థుల సిలబస్ పూర్తయింది. ఇటీవలే మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా ముగిశాయి. ప్రయోగ పరీక్షలు కొనసాగుతు న్నాయి. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతోంది. ఈసారి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం కలిపి 33 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. గతేడాది కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ఆయా కళాశాలల అధ్యాపకులు విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నారు. నిత్యం స్టడీ హవర్స్ నిర్వహిస్తూ విద్యార్థు లకు వచ్చిన సందేహాలను వెంటవెంటనే నివృత్తి చేస్తున్నారు. అయితే కొందరిలో వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షలంటే భయం, ఆందోళన సర్వసాధారణం. పరీక్షల్లో పాస్ అవుతామో.. లేదోనని, తక్కువ మార్కులు

వివరాలు 4లో..

## చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చూపాలి....!
-డీఎస్పీ కె.రాజశేఖర రాజు

వివరాలు 8లో..




## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
### -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)
ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం, దౌతిగూడెం, బిమానపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి గ్రామ ప్రజలను ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడి సమస్యలు

వివరాలు 8లో..

## కె.వి.పి యస్ క్యాలండర్ ఆవిష్కరణ




**నకిరేకల్ ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్ ను బుధవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు వంగూరి వెంకన్న వి జమదగ్ని, డి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ను సద్వినియోగం చేసుకోండి

### - బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ తెలిపారు. బుధవారం 45 వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మాజీ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కంటి పరిక్షల అనంతరం కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి,జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి,మీలా వంశి,వెంపటి శభరినాథ్,బండారు రాజా,కుమ్మరికుంట్ల లింగయ్య,భావ్ సింగ్,నూక వెంకటేశం గుప్త,మిర్యాల సుధాకర్, బెజగం ఫణి,వుల్లి రామాచారి,బొమ్మగాని సైదులు,ముద్ద భిక్షపతి,జానయ్య,మాశెట్టి శ్రీనివాసులు,గంట పవన్ ఆప్టమాలజిస్ట్,బాణాల వీరేంద్ర చారి,సందీప్,కార్తిక్,కళ్యాణ్,వేణు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్ జాయింట్ సెక్రెటరీగా చవ్వాకుల రాజు



**హాలియా,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ జాయింట్ సెక్రటరీగా చవ్వాకుల రామరాజు నియమితులయ్యారు. అను ముల మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన చవ్వాకుల రామరాజుని నియమించినట్లు అధ్యక్షుడు ఇండియా చాప్టర్ గౌస్ మంగళవారం జాయింట్ సెక్రటరీగా నియామకం అయినా రాజు అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తెలంగాణ జాయింట్ సెక్రెటరీగా నియామకమైన రాజు ఈ సందర్భం గా మాట్లాడుతూ మానవ హక్కుల విలువలను కాపాడడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తను నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు.

## కష్ట పడ్డ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా. ప్రభుత్వ విప్



**తుర్కపల్లి మండలం , ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి )** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ నేను అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం మండల గ్రామస్థాయి నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. అధికారంలోకి వచ్చినప్పటినుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వచ్చిన మార్పుల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను విడతల వారీగా లబ్ధిదారులకు అందజేస్తుందని, రైతు భరోసా, రైతు బీమా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటు ఇతర పథకాలు ప్రజలకు ఇస్తున్నామని కావున గ్రామాల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియమించిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి అత్యధిక స్థానాలు గెలిపించుకోవాలని అన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించి తీరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి , నాయకులు ఎలుగల రాజయ్య, కొమ్మిరి శెట్టి నర్సింలు, శుంకరి సెట్టయ్య, కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, కానుగంటి శ్రీనివాస్ ,రాజారాం నాయక్, దేవరుప్పల ఐలయ్య, రామ గౌని వెంకటేష్, సోమోల వెంకటేష్, బాలు యాదవ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సందర్శించిన విదేశీయులు





**నకిరేకల్ ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి** కట్టంగూరు మండలంలోని గంగాదేవి గూడెం వద్ద ఉన్న కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీని బుధవారం విదేశీయులు సందర్శించారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) హైదరాబాద్, కట్టంగూర్ ఉత్పత్తిదారుల కంపెనీ సందర్శించినిమ్మకాయ ద్వారా ఉత్పత్తులు, రైతుకు మేలు లాభాల గురించి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం, ఫర్టిలైజర్స్, పచ్చడి తయారీ, కోల్డ్ స్టోరేజ్, ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ హౌస్, వ్యవసాయం యంత్రాలు సిహెచ్సి సెంటర్ సందర్శించారు. తపోవనం ఆర్గానిక్ ఫార్మింగ్ సిస్టం ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు. పత్తి కట్టె తో బయోచార్ విధానం ద్వారా పంట పొలాలకు కర్బన శాతం పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ సోలార్ పవర్ ప్రొడక్షన్ ప్లాంట్ల ఏర్పాటుకు నిరుపేద మహిళల యూనిట్ ఏర్పాటుకు ప్రతీక్ ఫౌండేషన్ సహకారం ద్వారా ఒక్కొక్కరికి లక్ష విలు ఓవైన సోలార్ బ్యాటరీనలను 50 మంది మహిళా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఒక్క యూనిట్ కింద ఒక లక్ష రూపాయల రెండు కిలో వాట్ బ్యాటరీ, 540 కిలో వాట్స్ ప్యానల్ రెండు అందజేస్తారు. ఒక్కొదాని ద్వారా రోజుకు నాలుగు యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. మా ఎఫ్పిఓ ద్వారా టెక్నికల్ పార్ట్నర్స్ అందిస్తున్నాము. నిరుపేద మహిళా ఆర్థిక సహకారం అందించి తీర్చిదిద్దడం ద్వారా సామాజిక మార్పు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్ , ఐఆర్డీఎస్ రమేష్, ఎఫ్పిఓ అడ్వైజర్ నంద్యాల నర్సింహా రెడ్డి, ఎఫ్పిఓ చైర్మన్ చౌవుగోని సైదమ్మ, డైరెక్టర్లు అనంతరెడ్డి, ధర్మారెడ్డి, ఎఫ్పిఓ సిబ్బంది, రమేష్, యుగేందర్, ఓంకార్, పద్మమ్మ. జి. నరేష్.రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం లో 7 ఎకరాల ప్రభుత్వ భూమి ని పరిశీలించిన తహసీల్దార్





### ఆక్రమణలను తొలగించాలంటూ సిబ్బందికి ఆదేశం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజాజ్యోతి ):** అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నా రెవిన్యూ అధికారులు బుధవారం మిర్యాలగూడ మండలంలోని కొత్తగూడెం లో ఏడెకరాల ప్రభుత్వ భూమిని గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో డబల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం కొంత భూమిని సేకరించిన అప్పటి ప్రభుత్వం సుమారు రెండు ఎకరాల పరిధిలో డబల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టగా, మిగిలిన ఏడెకరాలు ఖాళీ స్థలం మిగిలివుంది. కాగా కొంతకాలంగా గ్రామానికి చెందిన కొందరు గడ్డి దొడ్లు, పెంట దిబ్బలు వేస్తూ భూమి ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొందరు ఏకంగా అందులో నిర్మాణాలు మొదలు పెట్టినట్లు ఫిర్యాదులు అందడంతో స్పందించిన తహసిల్దార్ హరిబాబు సిబ్బందితో కలిసి బుధవారం గ్రామానికి చేరుకొని భూమిని పరిశీలించారు. అన్యాక్రాంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి నోటీసులు అందజేసి వెంటనే ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమిలో నిరుపేదలైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కానీ, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కానీ వినియోగించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరస్వతి విద్యాలయంలో ఘనంగా స్వపారిపాలన దినోత్సవం

**ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సరస్వతి విద్యాలయంలో బుధవారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాటలను బోధించారు. విద్యార్థులు కలెక్టర్ గా,జిల్లా విద్యాధికారిగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా అలరించారు. ఈ సందర్భంగా పంజాల నరసయ్య ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ తొర్ర విష్ణు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాలను ఏర్పరుచుకొని వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. తమ పై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జే,ఈ,ఈ లో అత్యధిక మార్కులు సాధించిన..

# వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు

### అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం

**భువనగిరి,ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని శ్రీ,వైష్ణవి,జూనియర్ కార్పొరేట్ జూనియర్ కళాశాల విద్యార్థులు,నిన్న,ప్రకటించిన జే,ఈ,ఈ (మెయిన్ )సెషన్ 1లో అత్యధిక ఎన్,టి,ఏ స్కోరు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. జే ఈ ఈ లో మా కళాశాల విద్యార్థులు మిర్యాల,నిఖిల,87. 81, సిద్దంకి సాయి కృతి,85. 62 వల్లపు వైష్ణవి,80. 48సి హేచ్ భాను ప్రసాద్,79%రచ్చ దుర్గ ప్రసాద్,76. 50అత్యధిక మార్కులు సాధించినందుకు చాలా గర్వ పడుతున్నామని అన్నారు. అదే విధంగా గతం లో నీట్ ఎంట్రెన్స్,లో ఎంసెట్ లో క్వాలీఫయిడ్ అయ్యి నేడు మా కళాశాల విద్యార్థులు డాక్టర్ లుగా ఇంజనీర్ లుగా వివిధ, రంగాలలో స్థిర పడి ఉన్నత స్థానం లో ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేసారు. అదే,విధంగా ఎటువంటి ఎంట్రెన్స్,పరీక్షలు జరిగిన మా కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ,కనబర్చడం సంతోషకర విషయమని అన్నారు. అలాగే విద్యార్థులని ప్రతిభా వంతులుగా తీర్చి దిద్దుతున్న కళాశాల ఉపాధ్యా యులకు విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు డార్విన్

### - ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య



**నకిరేకల్ ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి** అజ్ఞానం, అశాస్త్రీయత, అంధ మతవిశ్వాసాలురాజ్యమేలుతున్న పద్దెనిమిదో శతాబ్దం పూర్వార్థంలో జీవుల పోరాటం,రూపాంతరం,సుస్థితరతను ప్రకృతి ఆధారంగా పరిశోధించి జీవపరిణామ సిద్ధాంతంతో ప్రపంచాన్ని సైన్సు వైపుకు మళ్లించిన మహనీయుడు చార్లెస్ డార్విన్ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి యాదయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జీవశాస్త్ర విభాగాలు నిర్వహించిన డార్విన్ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి డా. బెల్లి యాదయ్య మాట్లాడారు. ప్రాకృతిక శాస్త్రవేత్తగా జీవుల పుట్టుక మనుగడ పై దశాబ్దాలు శ్రమించి జీవశాస్త్రరంగంలో అనితర సాధ్యమైన రచనగా పేరుగాంచిన 'జాతుల ఆవిర్భావం, పరిణామం అనే గ్రంథం ద్వారా సైన్సుకు డార్విన్ చేసిన సేవలు ఎనలేనివని, సామాజిక శాస్త్రాల వికాసానికి డార్విన్ పరిణామవాద సిద్ధాంతం ఎంతో మేలుచేసిందని, డార్విన్ సిద్ధాంతాన్ని రచనలను అధ్యయనం చేస్తూ విద్యార్థులుపరిశోధకులుగా సైన్సు అభివృద్ధికి తమవంతుగా కృషిచేయాలని ప్రధానాచార్యులు అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసాచారి,సతీష్ మాట్లాడుతూ తన అరుదైన పరిశోధనల ద్వారా మానవ మస్తిష్కంలో పేరుకుపోయిన మూఢ ఆతవిశ్వాసాలపై తిరుగుబాటుదారుడిగా, జీవపరిణామ శాస్త్ర పితగా డార్విన్ మానవాళిచేత కొనియాడబడుతున్నాడని, డార్విన్ వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజేతలుగా ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమానికి వృక్షశాస్త్ర అధ్యాపకులు డా. శంకర్ సమన్వయకర్తగా వ్యవహరించారు. అధ్యాపకులు హరిత, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్,ఉపేందర్,శివశంకర్,నర్సింహాచారి కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం 'డార్విన్ డే' పై నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన భవాని,సుప్రియ, సమ్రీన్ లకు ప్రధానాచార్యులు బహుమతులను అందజేశారు.

# మహిళా భద్రతే షీ టీం లక్ష్యం...!

### -ఏఎస్ఐ షరీఫ్

### కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజాజ్యోతి ):** మహిళల భద్రత కోసమే షీ టీం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని షీ టీం ఏఎస్ఐ షరీఫ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాలు ఎంత పదునుగా మారినా ఇటీవల మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ముందుగా గుర్తించిన ఇబ్బందికర ప్రాంతాలలో షీ టీం సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు. బాధితులు నేరుగా గాని వాట్సాప్, హాక్ –ఐ యాప్ ద్వారా గాని షీ టీం పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. స్నేహపూర్వకమైన పోలీసింగ్ అందిస్తూ మహిళలకు సురక్షితమైన, భద్రతాపరమైన పరిస్థితులు కలుగజేసేందుకు అప్పటి ప్రభుత్వం చొరవతో పోలీసులు ఏర్పాటుచేసిన ప్రత్యేక విభాగమే షీ టీం అని అన్నారు. మారుతున్న చట్టాలను సౌకర్యాలను అవగాహన




చేసుకుని విద్యార్థినులు మహిళలు షీ టీం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి, మధు, లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

### అవగాహన, తగు జాగ్రత్తలతో బర్డ్ ఫ్లూ ను నియంత్రించవచ్చు

**-మండల పశు వైద్యాధికారిణి దుర్గా రమాదేవి.**

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12, ( ప్రజాజ్యోతి ):** అవగాహన, తగు జాగ్రత్తల తోనే కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ ను నియంత్రించవచ్చు అని మండల పశువైద్యాధికారి డాక్టర్ నాయిని దుర్గా రమాదేవి అన్నారు. కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ నియంత్రణ లో భాగంగా బుధవారం మండలంలోని అవంతిపురం, రాయినిపాలెం, సుబ్బారెడ్డి గూడెం గ్రామాలలోని పౌల్ట్రీ ఫారాలను సందర్శించి బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తి నియంత్రణ పై అవగాహన కల్పించారు. పక్షుల ద్వారా ఈ వైరస్ కోళ్ల పై ప్రభావం చూపుతుందని, వైరస్ తో చనిపోయిన కోళ్ళని పూడ్చి పెట్టకుండా బయటపడేయడం వల్ల ఈ వ్యాధి త్వరగా విస్తరిస్తుంద న్నారు. కోళ్ల ఫామ్ యాజమానులు వైరస్ తో చనిపోయిన కోళ్లను పూడ్చి పెట్టాలని కోరారు. ఎక్కువ ఉష్ణోగ్రతలో ఈ వైరస్ జీవించలేదని, 100 సెంటీగ్రేడ్ డిగ్రీల వద్ద ఉడికించిన గుడ్లు, మాంసం తినడం వల్ల ఎలాంటి అనారోగ్యం సోకదన్నారు. ఆమె వెంట పశు వైద్య సిబ్బంది ఉన్నారు.



### ప్రజలకు అవగాహన కోసం

## మోడల్ ఇందిర ఇండ్లను నిర్మించాలి

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ప్రజలలో అవగాహన కల్పించేందుకుగాను ముఖ్యమైన పట్టణాలు, మండల కేంద్రాలలో మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కలెక్టరేట్ లో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లు బాగుందని, ఇదేవిధంగా నల్గొండ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలు, ముఖ్యమైన పట్టణాలలో ప్రజలకు అవగాహన కల్పించేందుకుగాను ఇలాంటి మోడల్ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో ఇందిరమ్మ ఇండ్లు కూడా ఒకటని పేర్కొన్నారు. జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## వీర్లపాటి కౌసల్య మృతికి సంతాపం



**నకిరేకల్ ఫిబ్రవరి 12ప్రజా జ్యోతి** నకిరేకల్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మెదటితరం నాయకులు వీర్లపాటి జానయ్య సతిమణి వీర్లపాటి కౌసల్య బుధవారం మృతిచెందగా ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో బిఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటికం సత్తయ్య గౌడ్, తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య, నాయకులు సోమయాదగిరి, దైదసుదాకర్, రాచకొండ వెంకన్న గౌడ్, చిలుకూరి లక్ష్మి నరసయ్య, ఏర్పుల సైదులు, ,రాచరికపు రామబ్రహ్మం చారి, భాదిని వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించడం లేదని యువతిపై పెట్రోల్ పోసిన యువకుడు

### -వ్యక్తిపై కేసు నమోదు ఎస్ఐ ముత్తయ్య



**హుజూర్ నగర్, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** ప్రేమ పేరుతో యువతి పై పెట్రోలు పోసి హత్యాయత్నం చేసిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ముత్తయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మొటమర్రి గ్రామానికి చెందిన సుందర్ ప్రమోద్ కుమార్ అనే వ్యక్తి అదే గ్రామానికే చెందిన తన స్కూల్ జూనియర్ యువతి(23)ని కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తుండడంతో ఆ యువతి 3 నెలల నుండి హుజూర్ నగర్ పట్టణంలోని తన మేనమామ ఇంటి వద్ద ఉంటూ కోదాడ రోడ్డకు గల దీపెన్ ఏఐ ఆఫీస్ నందు ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది. కాగా సోమవారం మద్యాహ్నం 02. 30 గంటల సమయంలో సదరు యువతికి ఫోన్ చేసి మాట్లాడాలని రమ్మని కోరగా ఆమె ఆఫీస్ నుండి బయటకు రాగా తనను ఎందుకు ప్రేమించడం లేదని ఆమెతో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్లో ఉన్న పెట్రోల్ ఆమెపై పోసి చంపడానికి ప్రయత్నించినట్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుండిని రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితుడి వద్ద నుండి ద్విచక్ర వాహనాన్ని సెల్ ఫోన్, పెట్రోల్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లు బలరాం రెడ్డి, సురేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అధిక స్థానాలు ఖాయం

## కాంగ్రెస్ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్



**రామన్నపేట ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధిస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజాపాలనపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను అపోహాలను ప్రజలు నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 14 మాసాలలో పేద ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని అన్నారు. ప్రస్తుతం రైతులకు రైతు భరోసా ఎకరాకు 6000 చొప్పున పంపిణీ చేశారు అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు ఒక్క ఇల్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు భూమి లేని పేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయడానికి అర్హులైన వారి జాబితా రూపొందించి లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి సన్నాహాలు చేపడుతుంటే ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారి మాటలు నమ్మవద్దు అని అన్నారు.

# సర్పంచ్'కు ముందే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు సబబు కాదు

## - సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్



**గరిడేపల్లి,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** సర్పంచ్'కు ముందే ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించడం సబబు కాదని సిపిఎం మండల కార్యదర్శి యాకూబ్ అన్నారు. బుధ వారం గరిడేపల్లి మండలం కీత వారిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ తుమ్మల సైదయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని చెప్పుకొనే పాలకులు సంవత్సరం దాటిన సర్పంచ్ ఎన్నికలు కాకుండా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకు మాత్రమే నిధులుస్తూ ఇతర రాష్ట్రాలకు మొండి చేయి చూపడం వల్ల గ్రామీణ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. గ్రామాలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రాలు,దేశాలు అభివృద్ధిపథంలో నడుస్తాయన్నారు. సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం దాటిన ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోసపాడు బిక్షం,మండల కమిటీ సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్,తుమ్మల సైదయ్య, భూతం నాగరాజు,సోమయ్య, ఎల్లావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

## -కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.



**మునగాల ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి):** -మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన మిట్టఘనుకుల వీరబాబు నాయనమ్మ మిట్టగనకుల సాయమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో, బుధవారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దిశాదినకర్మ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అయిన ప్రతి వ్యక్తికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల మాజీ జెడ్పిటిసి కోలా ఉపేందర్ రావు, సోమిరెడ్డి వీరారెడ్డి, నాగిరెడ్డి లింగయ్య ,గడ్డం లక్ష్మీనారాయణ, మంగయ్య, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, లచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

# ఒత్తిడికి చెక్.. టెలిమానస్

## అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్
## ఇంటర్ విద్యార్థులకు ప్రయోజనం
## మానసిక నిపుణులతో సలహాలు
## జిల్లాలో ఇంటర్ పరీక్షలు రాయనున్న 33వేల మంది విద్యార్థులు
## ఉత్తమ ఫలితాల సాధనకు దోహదం

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఇంటర్ విద్యార్థుల సిలబస్ పూర్తయింది. ఇటీవలే మొదటి ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా ముగిశాయి. ప్రయోగ పరీక్షలు కొనసాగుతు న్నాయి. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతోంది. ఈసారి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం కలిపి 33 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. గతేడాది కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ఆయా కళాశాలల అధ్యాపకులు విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నారు. నిత్యం స్టడీ హవర్స్ నిర్వహిస్తూ విద్యార్థు లకు వచ్చిన సందేహాలను వెంటవెంటనే నివృత్తి చేస్తున్నారు. అయితే కొందరిలో వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షలంటే భయం, ఆందోళన సర్వసాధారణం. పరీక్షల్లో పాస్ అవుతామో.. లేదోనని, తక్కువ మార్కులు వస్తాయేమోనని భయపడతారు. కొన్నిసార్లు ఆశించిన మార్కులు రాకపోతే ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు గతంలో చోటు చేసుకున్నాయి. ఇలాంటి ఘటనలు గతంలో చూసిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల్లో పరీక్షలంటే నెలకొన్న భయాన్ని పోగొట్టి వారి మానసిక పరిస్థితిని మెరుగుపరిచి వారిలో మనోధైర్యం నింపేందుకు టెలిమానస్ అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకువచ్చింది. ఇందుకు గాను టోల్ ఫ్రీ నంబర్ 14416ను అందుబాటులోకి తీసుకువచ్చింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన నేషనల్ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియాలో భాగంగా ఈ కార్య క్రమం అమలు చేస్తున్నారు.

**అవగాహన కల్పిస్తే మేలు...**

పరీక్షల సమయంలో ఒత్తిడికి గురయ్యే విద్యార్థులు టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేసి తగిన సాయం పొందవచ్చు. ఈ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఫోన్ చేయగానే శిక్షణ పొందిన మానసిక నిపుణులు విద్యార్థుల సమస్యలను పూర్తిగా విని తగిన సలహాలు, సూచనలు ఇస్తారు. టెలిమానస్ కార్యక్రమంపై కళాశాలలో పోలీస్, వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యం లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తే వారికి మేలు చేకూరుతుందని పలువురు విద్యావేత్తలు భావిస్తున్నారు.

**మానసిక స్థితి మెరుగుపరిచేందుకు..**

టెలిమానస్ అనేది టెలిమెంటల్ హెల్త్ అసిస్టెన్స్ నేషనల్ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియా కార్యక్రమంలో ముఖ్యమైంది. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో నెలకొన్న భయాన్ని పారదోలి విద్యార్థుల మానసిక స్థితిని మెరుగు పరచడం దీని ముఖ్య ఉద్దేశం. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరమైందని వైద్యశాఖ, మానసిక నిపుణులు చెబుతున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి...**

టెలిమానస్ ఇంటర్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంది. పరీక్షలంటే భయం, ఆందోళన ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేస్తే వెంటనే శిక్షణ పొందిన మానసిక నిపు ణులు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తారు. వారిలోని భయాన్ని పోగొడతారు.

**కళాశాకు ఇద్దరు కౌన్సిలర్లు...**

దస్రు నాయక్ (జిల్లా ఇంటర్మీడియట్

నల్లగొండ జిల్లాలో 13 ప్రభుత్వ 52 ప్రైవేట్ కళాశాలలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు టెలి మానస్ తో పాటు ప్రతి కళాశాలకు ఇద్దరు లెక్చరర్ లను కౌన్సిలర్ గా నియమించాం. అమ్మాయిలకు ఒకరు, అబ్బాయిలకు మరొకరు. ఈనెల చివరి వారంలో సెకండ్ ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే వారి కళాశాలలోని కౌన్సిలర్లను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకోవాలి.

# వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి




## పెండింగ్ క్లైయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలి
## రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు

**నల్గొండ, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ బోర్డును వెంటనే నియమించాలని, బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములులి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు కంచి కేశవులు అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా, సహజ మరణం, శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను భీమా కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందని అన్నారు. అన్ని యూనియన్లు కొద్దిగా వెనకకు తగ్గిన పూర్తిగా విరమించుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డు సైట్ అందుబాటులోకి వచ్చిన ఇంకా క్లైయిమ్స్ పరిష్కారం కాకుండా ఉండిపోయాయని వీటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘాలు పోరాడుతుంటే ఉన్న వెల్ఫేర్ బోర్డు నే నిర్వీర్యం చేయాలని ప్రభుత్వం చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డులో 5600 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ అనుమతి లేకుండా బోర్డు నిధులు ఖర్చు చేయరాదని నిబంధన ఉన్న పాటించడం లేదని ఆరోపించారు. బోర్డు ద్వారా అమలవుతున్న ఈ పథకాలను బీమా కంపెనీలకు అప్పచెప్పితే బోర్డు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని సెస్సు నిధులు వసూలు చేయరని దీనివలన బీమా కంపెనీల అధికారులకు ఏజెంట్లకు కమీషన్స్ తప్ప కార్మికులకు ఏ రకమైన ప్రయోజనం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, ఎస్ కె. బషీర్, పోలే సత్యనారాయణ, బి దయానంద్, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్, ఎస్. సైదాచారి, కత్తుల శంకర్, బి. వెంకటయ్య యాదయ్య, వెంకట్ రాములు, చిరంజీవి, ఎస్.కె. హుస్సేన్, వెంకట్రావు, మల్లేష్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వరి లో తెగుళ్లు రాకుండా తగు జాగ్రత్తలు పాటించండి

## - ఏ ఓ సైదా నాయక్

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 12, ( ప్రజాజ్యోతి ): –** మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామంలోని పలు వరి వ్యవసాయ క్షేత్రాలను మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ బుధవారం సందర్శించి పరిశీలించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ రాత్రి వేళల్లో చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల అగ్గి తెగులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని, మెడ విరుపు తెగులు కూడా వచ్చే అవకాశాలు ఉంటుందన్నారు. యూరియా మోతాదును తగ్గించి నివారణ చర్యల కింద ట్రై సైక్లోజోలు 6గ్రాములు అజోగ్జ్రోబిన్, మ్యాంగోజప్ మందులను 2. 5గ్రాములు పిచికారి చేసుకోవాలని కోరారు. కాండంతొలిచే పురుగు అధికంగా ఉండడం గమనించారు. పురుగు నివారణకు కార్తప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 1. 5 గ్రాములు ఇన్సిపియో (ఐసొసైక్లోసరం )6 మిల్లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ లక్షణాలు అధిక యూరియా వాడడం వలన కూడా వస్తుందని



రైతులను సూచించారు. పొలాలు ఈత సమయంలో అధిక యూరియాను వాడకూడదని చెప్పారు. కార్యక్రమంలో రైతులు రంగారెడ్డి, చంద్ర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమాజసేవలో భాగస్వాములు కావాలి

## - తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి



**మునగాల ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి): –** మునగాల మండలం ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో యలమంచిలి ఆదిశేష సాయి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు యలమంచిలి శ్రీనివాసరావు –విజయలక్ష్మి దంపతులు నిర్మించిన అదనపు నాలుగు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని గదులను మరియు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమాజ సేవలో ముందుండాలని, ప్రతి తండ్రి తమ పిల్లలను ఆదర్శవంతంగా పెంచి మంచి సత్ప్రవర్తనతో ముందుకు పోయేలాగా, అలాగే మంచి విద్యాబుద్ధులతో పాటు మంచి నడవడికను అలవాటు చేయాలని, నేడు మనం మన తల్లిదండ్రుల పట్ల ఎలా ప్రవర్తిస్తామో మన పిల్లలు భవిష్యత్తులో అలాగే ప్రవర్తిస్తారని, అందుకే మన ఎదుగుదలకు మనకోసం ఎన్నో రకాలుగా అహర్నిశలు కృషిచేసి పెంచి పెద్ద చేసిన మన తల్లిదండ్రులను వారి వృద్ధాప్యంలో కంటికి రెప్పలాగా కాపాడుకోవాలని సమాజంలో అనాథ శరణాలయాలు ఉండాలి కానీ వృద్ధాశ్రమాలు ఉండకూడదని ఎవరూ లేని అనాథలకు ఆశ్రయం కల్పించేందుకు మాత్రమే. ఈ అనాథ శరణాలయాలు ఉపయోగపడాలి కానీ వృద్ధాప్యం వచ్చాక పిల్లలు ఉండి తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలలోకి పంపించడం బాధాకరమని అందుకే సమాజంలో ఎవరు లేని అనాథలకు అండగా నిలిచేందుకు ఇలాంటి అనాథ ఆశ్రమాలు ఉండాలి అంతేకానీ అన్ని ఉండి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఇలా అనాథ ఆశ్రమంలో చేర్పించడం బాధాకరమని అలాగే వారి కుమారుడు జ్ఞాపకార్థం యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు ఇలా అనాథ ఆశ్రమంలో. వారికోసం నాలుగు రూములు కట్టించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ శ్రీనివాసరావు గారి దంపతులను ఆదర్శంగా తీసుకోవాలని అలాగే 25 సంవత్సరాలుగా సమాజ సేవలో ముందుంటున్న నాగిరెడ్డి విజయమ్మ మ సేవలు అభినందనీయమని అన్నారు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో. . ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు. కోదాడ డిఎస్పి యం శ్రీధర్ రెడ్డి. ముత్తవరపు పాండురంగారావు దాతలు యలమంచిలి శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ వెంకట నరసయ్య ఓరుగంటి ప్రభాకర్ మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ పబ్బాగీత నర్ర సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని గోపలాయపల్లి గ్రామంలో బుధవారం శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని తిరు కళ్యాణ మహోత్సవంలో పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రం తర్వాత నల్లగొండ జిల్లాలో రెండవ పుణ్యక్షేత్రంగా శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా చెరువుగట్టు ఆలయాన్ని అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఆలయానికి పూత వేటు దూరంలో ఉన్న బ్రాహ్మణ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, రాబోయే రోజుల్లో మరింత అద్భుతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ఆనాడు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్ ఎల్ బి సి, స్వరంగాన్ని మంజూరు చేయించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎస్ ఎల్ బి సి స్వరంగ మార్గం, మరియు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి, కృష్ణమ్మను వేణుగోపాల స్వామి చెంతకు చేరుస్తానని, బ్రాహ్మణ ప్రాజెక్టు ద్వారా, రాబోయే వారం పది రోజుల్లో దాదాపు 40 వేల ఎకరాలకు సాకు నీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, వచ్చే మే నెల నాటికి లక్ష ఎకరాలకు నీరు సాగు అందజేస్తామని, 70 శాతం పూర్తయిన ఎస్ఎల్బీసీ స్వరంగం పనులను పదేళ్లు కేసీఆర్ పక్కన పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అమెరికాకు పోయి బోరింగ్ స్పేర్ పార్ట్స్ తెప్పించడం జరిగిందని, వచ్చే రెండు సంవత్సరాల్లో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తిచేసి నల్లగొండలో బంగారు కొండగా మారుస్తానని, ప్రతి ఎకరాకు నీళ్లు అందజేసి, ప్రతి ఇంటికి నీటిని అందజేస్తానని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, గాయం శ్యాంసుందర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, నేతగాని కృష్ణయ్య, దైద రవీందర్, పన్నాల లచ్చిరెడ్డి, స్థానిక ఎస్సై డి క్రాంతి కుమార్, సిఐ నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం పాల్గొన్నారు.



## రామాపురం క్రాస్ రోడ్ వద్ద

# పోలీసుల తనిఖీలు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి):** బర్డ్ ఫ్లూ వ్యాధి విస్తరిస్తుడటంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు ఎగుమతి అవుతున్న కోళ్ల వాహనాలను తెలంగాణ పోలీసులు కోదాడ మండలం రామాపురం క్రాస్ రోడ్ వద్ద నిలిపి తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీలలో బుధవారం జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. పోలీసులతోపాటు కలిసి చెక్ పోస్టుల వద్ద పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. కోళ్లను ఎగుమతి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాప్తికి ఎక్కువ శాతం వాహనాలు కారణమవుతున్నాయని వాహనాలను శానిటైజ్ చేయాలని చనిపోయిన కోళ్లను గుంత తీసి సున్నం పోసి పుడ్చాలని సూచించారు. కాలువలో ఆరు బయట ప్రాంతాలలో పడవేయరాదని తెలిపారు. కొన్ని రోజులపాటు చికెన్ తినకుండా ఉండడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, కోదాడ మండల పశువైద్యాధికారి మధు, పశు వైద్య సిబ్బంది చిరంజీవి, శ్రీను పాల్గొన్నారు.

# నాగారం నూతన గా సంత ప్రారంభోత్సవ పనులు ముమ్మరం



**నాగారం ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి.** మండల కేంద్రంలో ఈనెల 14వ తారీకు శుక్రవారం రోజున ప్రారంభం కానున్న సంతపనులు ముమ్మరం చేస్తున్నారని నూతన గా ఏర్పాటుమె సంత వ్యవస్థాపక నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంగదుట్ల దశరథ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంతలో నాగారం మండల ప్రజలు, పరిసర మండల , గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సంత ప్రారంభోత్సవంలో రైతులకు పేదలకు అందరికి సరసమైన ధరలు నిత్యవసరాలు కూరగాయలు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా మేకలు పశువులు తదితర నిత్యవసరాలన్నీ రైతులకు పేదలకు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి ఆదాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంత నిర్వహణ వ్యవస్థాపక కమిటీ సభ్యులు జాజుల వీరయ్య చిప్పలపల్లి మల్సూరు కన్నెబోయిన లింగమల్లు చిప్పలపల్లి ఉపేందర్ శివ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ



**మునగాల ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి): –**మునగాల మండల కేంద్రానికి అమరోజు సోమయ్య గత కొద్దికాలం క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి దయా గుణ హృదయంతో మునగాల మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చింతకాయల నాగరాజు 25 కేజీల బియ్యం మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ సురేష్ ,తంగెళ్ల బుచ్చిబాబు, వల్లోజు జానకి రాములు, సుంకరి సతీష్, మరియు సోమయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చిలక వినయ్ కు ఘన సన్మానం



**చిలుకూరు ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** చిలుకూరు మండలం లోని నారాయణపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చిలక వినయ్ కు ఘన సన్మానం చేశారు. చిలకా వినయ్ సూర్యాపేట లో నిర్వహించిన కబడ్డీ టీంకు కోచ్ గా నిర్వహించినందున వినయ్ ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొల్లెపొంగు కాశి ( కాశయ్య ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుటుంబరావు , జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, ఎంఆర్పిఎస్ నాయకులు, వార్డ్ మెంబర్ ఎం శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లెపంగు వెంకటి, సిహెచ్ నాగరాజు, కే వీరస్వామి, సైదులు, లాలు, తిరుపతి, ఎంఆర్పిఎస్ నాయకులు , మహిళలు , యువకులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ బడిలో ప్రభుత్వ ఉపాధ్యాయుడి బిడ్డ



**గరిడేపల్లి,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** పేద,బడుగు,బలహీనవర్గాల వారే తమ పిల్లలను అప్పోసప్పో చేసి ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారు. మరి ప్రభుత్వ ఉద్యోగులైతే మరింత పేరున్న ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు నర్సింగ్ నరేష్ తమ బిడ్డని ప్రభుత్వ పాఠశాలలకు పంపి తాను ఆదర్శ ఉపాధ్యాయుడినని నిరూపించుకున్నారు. పాలకీడు జడ్పిహెచ్ఎస్ స్కూల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నర్సింగ్ నరేష్ తమ కుమార్తె నేహా ని తన సొంత గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో ఆరవ తరగతిలో జాయిన్ చేశారు. బుధవారం తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ నిర్వహించగా విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, తెలుగు ఉపాధ్యాయుడు నాగేశ్వరావు,తోటి ఉపాధ్యాయులు నర్సింగ్ నరేష్ ని అభినందించారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ




**మునగాల ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి):** –మునగాల మండలం వెంకటరాంపురం గ్రామంలో నిరుపేద దళిత కుటుంబానికి చెందిన చింతా సైదులు ఇల్లు షార్ట్ సర్క్యూట్తో కాలిపోవడంతో ఆ కుటుంబానికి శ్రీరామ యువత ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. విద్యుత్ ప్రమాదంలో వారికి ఉన్న చిన్నపాటి గుడిసె కాలిపోవడంతో నిరాశ్రయులై వీధిన పడ్డారని ఈ కుటుంబానికి ప్రభుత్వం ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ యూత్ సభ్యులు పోతుగంటి వెంకటేశ్వర్లు, గోవర్ధన్, నాగేశ్వరరావు, అందే సాంబయ్య, బిట్టు వెంకటేశ్వర్లు,సురేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




# దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదం

**నార్కట్ పల్లి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో దాతల సహకారంతో పున్నమి పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. అంతకుముందు ఉదయం 8 గంటల నుంచి దేవాలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ ఉత్తర పెల్లి అనంతచార్యులు స్వామివారికి పంచామృతం. అభిషేకాలు. స్వామి వారి దివ్య దర్శనం. గోత్రనామార్చన. భక్తులకు తీర్థప్రసాదం వినియోగించారు. అన్న ప్రసాద దాతలు పల్లెర్ల బిక్షపతి ధర్మపత్ని నిర్మల 200 మంది భక్తులకు అన్న ప్రసాదం విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపకుడు పేదంట సోము. గడుగోజు యాదమ్మ. చోలేటి బ్రహ్మాచారి. అన్న ప్రసాద కార్యనిర్వాకుడు గడుగోసు సత్యనారాయణ చారి. చోల్లేటి శ్రీనివాసాచారి. జి.రమేష్. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు



# శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ నూతన అధ్యక్షునిగా కుర్రి గోపయ్య యాదవ్

**ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు నూతన కమిటీని నియామకం చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు**

**ఎమ్మెల్యే సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నాయకులు చిత్తలూరు శివయ్య గ్రామ పెద్దల సమక్షంలో ఎమ్మెల్యే పద్మావతి ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. చైర్మన్గా గ్రామానికి చెందిన కుర్రి గోపయ్య యాదవ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ కుర్రి గోపయ్య యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నాయకుల అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు అనంతరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్నేని బాబు మాట్లాడుతూ నూతన పాలకవర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈనెల 22 23 తేదీల్లో జరగబోయే వార్షికోత్సవానికి అన్నదానం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఉన్నారు.



# ఘనంగా శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



**గరిడేపల్లి,ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పొనుగోడు గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో బుధవారం స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ తదుపరి ధ్రువమూర్తులకు అభిషేకము,అలంకరణ ప్రాబోధిక ఆరగింపు,సుదర్శన హోమములు,పూర్ణాహుతి, కల్యాణ ఉత్సవంలో భాగంగా ఎదుర్కొల్లు,శ్రీ రుక్మిణి సత్య భామ సమేత వేణుగోపాల స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవము నిర్వహించారు. మంగళా శాసనాలు తీర్థ ప్రసాద వినియోగాల అనంతరం మహా అన్నదాన కార్యక్రమం గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి,ఆలయ అర్చకులు,మాజీ చైర్మన్ పిచ్చయ్య,కటకం రమేష్,నెలపట్ల వెంకటేశ్వర్లు, బతినీ రాంబాబు,సైదాచారి, యేడిపాల శ్రీదేవీ,ఆదిరెడ్డి, దేవిరెడ్డి,సుధాకర్, బత్తిని సైదులు,అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# నార్కట్పల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలి



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి ):** గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు 14 నెలలుగా చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాడని అధికారులు వెంటనే స్పందించి కాంటాక్ట్ పెద్ద చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగామాజీ బి ఆర్ ఎస్ ఎంపీటీసీ సభ్యులు చిరుమర్తి యాదయ్య మాట్లాడుతూ.. రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో వాహనదారులు ప్రమాదాలు గురై కాళ్లు చేతులు విరిగిన సందర్భాలు ఉన్నాయన్నారు. బస్సు డిపో వద్ద ఇరుకు రోడ్డుపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, బస్టాండ్ సమీపంలో ఉన్న దుమ్ము దూళి కారణంగా శ్వాస కోస వ్యాధికి గురవుతున్నారన్నారు. వెంటనే విస్తరణ పనులు చేపట్టకుంటే అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 14న స్థానిక మునుగోడు రోడ్డు నుంచి అమ్మనబోలు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బయన్న, వెంపటి శ్రీనివాస్, మేడ బోయిన శ్రీనివాస్, లింగాల యాదయ్య, కొప్పు శ్రవణ్, ఆమన గంటి ఐలయ్య, గూడూరు అంజిరెడ్డి, గణేష్, నడింపల్లి శ్రవణ్ బుల్లెదు రామలింగం, పుల్లెంల వెంకట్ పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలను ప్రోత్సహించేలా అధికారులు పరిశోధనలు కొనసాగించాలి

## రాళ్లు ఉన్న భూములలో కుంకుడు పంటను ప్రోత్సహించాలి

## నర్సరీ పెంచేందుకుగాను 25 లక్షల తో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** నల్గొండ జిల్లాలో కొత్త ఉద్యాన పంటలను ప్రోత్సహించే విధంగా ఉద్యాన శాఖ అధికారులు పరిశోధన కార్యక్రమాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి లో ఉన్న ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. పరిశోధన కేంద్రం ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బత్తాయి, నిమ్మ పంటలపై పరిశోధనలతో పాటు మేలైన మొక్కలను తయారు చేసి రైతులకు అందజేస్తున్నారు. జిల్లాలో 43 వేల ఎకరాలలో బత్తాయి, తొమ్మిది వేల ఎకరాలలో నిమ్మ తోటలు పంటలు పండిస్తుండగా, వీటి ద్వారా ఇంకా మెరుగైన దిగుబడులు వచ్చేలా రైతులకు మంచి మొక్కలను తయారు చేసే విధంగా పరిశోధన కొనసాగించాలని అన్నారు. రాళ్లు, రప్పలు ఉన్న భూములలో కుంకుడు పంటను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంతేగాక నల్గొండ జిల్లాలో కొత్త ఉద్యాన పంటలు పండించేందుకు కొత్త పంటలపై అధ్యయనం చేయాలని సూచించారు. ఇందుకు కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో తాటి, ఈత చెట్లను పెంచే విధంగా చూడాలని అన్నారు. అలాగే కొండమల్లేపల్లి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని మరింత తీర్చిదిద్దాలని సూచించారు. కాగా పరిశోధన కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నీటి కొరత ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఉద్యాన పరిశోధన కేంద్రంలో ఉద్యాన నర్సరీ పెంచేందుకుగాను 25 లక్షల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇన్పుట్ డీలర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి వారితో మాట్లాడారు. జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సాయిబాబా, సీనియర్ సైంటిస్టు రాజు గౌడ్, ట్రైనింగ్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# చీదేళ్ల శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు





**పెన్ పహాడ్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చీదేళ్ల గ్రామములో 110 సంవత్సరాల క్రితం కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర ప్రతి సంవత్సరం గ్రామము పరిసర ప్రాంత ప్రజల సహకారంతో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం, ఫిబ్రవరి 12వ తారీకు నుండి 17వ తారీకు వరకు జరగనున్న జాతర కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఉత్సవ విగ్రహాలు గ్రామపురవీధులలో అంగరంగ వైభవంగా భాజ భజంత్రీలు భజనల మధ్య ఊరేగింపు దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, దేవల కమిటీ సభ్యుల అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తారీఖున మధ్యాహ్నం ఒంటిగంటకు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఊరేగింపుతో ప్రారంభమైన జాతర 17వ తారీఖున శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కళ్యాణ మహోత్సవం చంద్రపట్నం నిర్వహించబడుతుందని అన్నారు. తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ మ్యాట్ పై నిర్వహించబడుతున్నాయని వారు తెలిపినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం అమృతా రెడ్డి, తంగేళ్ళగూడెం మాజీ సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ ధర్మయ్య, దేశ గాని శ్రీనివాస్, వెన్న గోపిరెడ్డి, కీర్తి వెంకట్రావు, కీర్తి యలమంచయ్య, బిజీగ గోపి, జాల సైదులు, గొట్టిపర్తి గోవింద్, బొమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి, అనంతుల ఆంజనేయులు, షేక్ షాంద్, మునగవేటి వెంకటేష్ ,చేరాల బ్రహ్మచారి, కొండమీది గోపి, పందుల నాగరాజు ,దేవరం ప్రభాకర్ రెడ్డి, కొండమీది ఎర్ర గోపయ్య, దేవాలయ పూజారి గోపయ్య, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి వారి కళ్యాణ ఉత్సవము





**మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ వేణుగోపాలస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు అనగా బుధవారం స్వామి వారి కళ్యాణ ఉత్సవ కార్యక్రమం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. బుధవారంబిరాత్రి 7:45 నిమిషములకు వేద పండితులచే కళ్యాణం అత్యంత వైభవముగా కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కళ్యాణం మరియు లైటింగ్ ప్రభ సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ పెద్దల మరియు మండల పెద్దల సహాయ సహకారంలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో శంభిరెడ్డి,దేవాలయ కమిటీ చైర్మన్ సింగారపు సైదులు, భక్తులు, పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటమి సహజం :మొదటి బహుమతి దాత నరందాస్ పవన్



**మల్లేపల్లి, ఫిబ్రవరి 12,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కొండమల్లేపల్లి ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ విజయవంతంగా నిర్వహించారు. మొదటి బహుమతి దాతగా నరం దాసు పవన్ విజేతకు 51,116/- రూపాయలు అందించారు. వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు పోకుండా డ్రగ్స్ కు బానిస కాకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని యువత సమయాన్ని వృధా చేయకుండా క్రీడల్లో రాణిస్తు ఉన్నతమైన స్థానాలకు చేరుకోవచ్చాన్నారు. క్రీడలతో మానసిన ఉల్లాసం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా మొదటి బహుమతిగా బోయ గూడెం, ద్వితీయ బహుమతి గుర్రంపోడు, తృతీయ బహుమతి మైటీ బాయ్స్, నాలుగవ బహుమతి ఏ వన్ స్టార్ మల్లేపల్లి. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ కు సహకరించిన దాతలు, క్రీడాకారులు ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## -ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం, దొతిగూడెం, బిమానపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పర్యటించి గ్రామ ప్రజలను ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరం దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశం యాదవ్ జిల్లా నాయకులు తడక వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి కొట్టం కరుణాకర్ రెడ్డి అనిరెడ్డి జగన్ రెడ్డి ఉప్పునూతల వెంకటేష్ ఏర్పుల శ్రీనివాస్ తోట శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు. .

# అంజనపల్లి జానయ్య మృతి,సంతాపం తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన సిపిఎం మాజీ ఎంపీటీసీ, పి ఏ సి ఎస్ డైరెక్టర్ గా పనిచేసిన అంజనపల్లి పిచ్చమ్మ భర్త జానయ్య (85) మంగళవారం అర్ధరాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య. ఏడుగురు కుమార్తెలు ఉన్నారు. బుధవారం జరిగిన అంత్యక్రియలలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు. మృతదేహం పై అరుణ పతాకాన్ని పెట్టి పుష్పగుచ్చాలు ఉంచి సంతాపం తెలిపారు . సంతాపం తెలిపిన వారిలో వివిధ పార్టీల నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు. కొక్కిరేణి పి ఏ సి ఎస్ చైర్మన్ చందా చంద్రయ్య. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ. మాజీ జెడ్పిటిసి పిన్నాని కోటేశ్వరరావు. మండల సిపిఎం కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, ఎస్ఐ గోపికృష్ణ సీనియర్ జర్నలిస్ట్ ధనియాకు వెంకటేశ్వర్లు. రణపంగి కృష్ణ. గుర్రం గోపాల్ రెడ్డి. మడ్డి అంజిబాబు గౌడ్. బొమ్మిరెడ్డి గోపిరెడ్డి. కొండమీది రాములు. అనంతుల గురవయ్య. నందిగామ సైదులు. కస్తాల వెంకటేశ్వర్లు. కట్టెల విజయకుమార్. మిరియాల వెంకటేశ్వర్లు. రణపంగి రమణయ్య ఉన్నారు.

# వాజపేయి-, విశాఖ ఉక్కు




స్వతంత్ర భారతదేశంలో ప్రప్రథమంగా ఏర్పడ్డ తొలి కాంగ్రేసేతర ప్రభుత్వ విదేశాంగ విధానం గూర్చి తెలుసుకోవడానికి సకల దేశాలు సహజంగానే ఎంతో ఆసక్తితో ఎదురు చూశాయి. విదేశాంగ విధానంలో నూతన ఒరవడికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెబుతూ, తాము నెహ్రూ విధానానికి భిన్నంగా ఏ రకమైన మార్పులు తీసుకోరావడం లేదని విదేశీ వ్యవహారాల మంత్రి అటల్ బిహారి వాజపేయి చెప్పడం సంచలనం సృష్టించింది. సోవియట్ యూనియన్‌తో మన మైత్రి యథా ప్రకారం కొనసాగుతుందని, భారత దేశ ఉక్కు పారిశ్రామిక రంగంలో రష్యా పాత్ర కించిత్ కూడా తగ్గబోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. విశాఖపట్టణంలో నెలకొల్పనున్న ఉక్కు పరిశ్రమలో రష్యా మరింత కీలక పాత్ర వహించనున్నట్లుగా 1977లో పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్వహించిన దౌత్యవేత్తల సమావేశంలో వాజపేయి వెల్లడించారు. భిలాయి, బొకారో ఉక్కు పరిశ్రమల తర్వాత భారత్ సోవియట్ పై ఆధారపడడం తగ్గించి ఇతర దేశాల వైపు చూస్తున్నట్లుగా పలువురు అనుమానించారు. దీనికి తగినట్లుగా రూర్కెలా, దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమలకు జర్మనీ, బ్రిటన్ సహాయం నేపథ్యంలో, జనసంఘ్ నేత, మేధావి అయిన వాజ్ పేయి సహజంగా మార్పును స్వాగతించవచ్చని పలువురు దౌత్యవేత్తలు భావించారు. అయితే ఆనాటి సోవియట్ యూనియన్ విదేశాంగ మంత్రి గ్రోమికోకు పంపిన ఒక సందేశంలో విశాఖ ఉక్కు పరిశ్రమ మన ఇరు దేశాల మధ్య మైత్రికి మరో వారధిగా మారనుందని వాజపేయి పేర్కొన్నారు. ఆ రకంగా ప్రారంభమైన విశాఖ ఉక్కు అనేక అవరోధాలను ఎదుర్కొంటూ నవరత్న ప్రభుత్వ రంగ సంస్థలలో ఒకటిగా ఎదిగింది. ఈ విశాఖ ఉక్కులో పని చేసిన అనుభవంతో గల్ఫ్ దేశాలకు వచ్చిన కొందరు ఇంజనీర్లు మరింత ఉన్నత స్థానాలకు ఎదిగారు. ఇక వర్తమానానికి వస్తే, వాజపేయి వారసుడిగా వచ్చిన నరేంద్ర మోదీది విభిన్న వైఖరి. పూర్తిగా ప్రైవేటీకరణ వైపు అమిత ఆసక్తి కనబరుస్తున్న మోదీ సర్కారు లాభదాయకమైన సంస్థలలో ఒకటిగా ఉన్న విశాఖ ఉక్కును విక్రయించాలని నిర్ణయించింది. అయితే ఇది విధాన నిర్ణయమని అందరు చేతులు ముడుచుకోని కూర్చోవడం విస్మయం కల్గిస్తుంది. నవరత్న ప్రభుత్వరంగ సంస్థలలో ఒకటయిన విశాఖ ఉక్కును ప్రభుత్వాలు ఎంత నిర్దయగా, వ్యూహాత్మకంగా దెబ్బతిసాయో అందరికీ తెలుసు. లక్ష్మి మిట్టల్ లాంటి భారతీయ ఉక్కు పారిశ్రామికవేత్తలు విదేశాలలో సైతం ఉక్కు రంగంలో రాణిస్తుండగా దేశంలోని ప్రఖ్యాత ప్రభుత్వరంగ సంస్థలలోని ఉక్కు పరిశ్రమలు దీవాలా తీస్తుండడం గమనార్హం. ప్రైవేటు సంస్థలకు చివరకు గల్ఫ్ దేశాలకు చెందిన కొన్ని అనామక సంస్థలకు కూడా ఖనిజ గనులను ఉదారంగా కేటాయించిన మోదీ సర్కారు విశాఖ ఉక్కుకు మాత్రం ఇనుప ఖనిజాల గనులు కేటాయించలేదు! సొంత గనులు కేటాయించక పోవడమే విశాఖ ఉక్కు మనుగడకు ఎసరు పెట్టింది. గనుల కేటాయింపు ఉన్న ప్రైవేటు సంస్థలు సగటున రూ. 1500 ముడి సరుకు కొరకు వెచ్చిస్తుండగా, కేటాయింపు లేని విశాఖ స్టీల్ రూ. 7000 వరకు వెచ్చిస్తుంది. మొత్తంగా ఆ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం, ఆర్థిక నివేదికలు వగైరా నిశితంగా పరిశీలిస్తే దాని నష్టాలకు ప్రభుత్వ విధానాలు కారణం కానీ సంస్థ కాదని స్పష్టమవుతుంది. భారత్ వలే కాకుండా గల్ఫ్ దేశాలు పూర్తిగా పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తాయి, కనీసం ఆదాయపు పన్ను కూడ లేకుండాసరళీకృత విపణి వ్యవస్థ ఇక్కడ అమలులో ఉంది. భారతదేశంలో ఇనుము తదితర ఖనిజ సంపద ఉన్నట్లుగా గల్ఫ్ దేశాలలో అపార చమురు నిక్షేపాలు ఉన్నాయి. రిగ్గింగ్ మొదలు ఉత్పత్తి, విక్రయాల వరకు ప్రతిదీ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు సమర్థంగా నిర్వహిస్తూ ప్రపంచంలోనె అగ్రగామిగా నిలిచాయి. యుద్ధాలు, సంక్షోభాలు, ఆర్థిక వ్యవస్థల ఉత్థాన పతనాలు మొదలైన అనేక కీలక ఘట్టాల మధ్య కూడ ఈ సంస్థలు గణనీయమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలను పరోక్షంగా శాసించే స్థాయికి ఎదగగా భారతదేశంలో మాత్రం ప్రభుత్వ రంగ సంస్థలను ఒక గుదిబండగా పరిగణించడాన్ని ఏమనుకోవాలి? ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణలో పాలకులకు చిత్తశుద్ధి, దృఢ సంకల్పం, నిజాయితీ కొరవడితే ఎంత గొప్ప వాణిజ్య అవకాశాలు ఉన్నప్పటికి ప్రయోజనం ఉండదని చెప్పడానికి విశాఖ ఉక్కే ఒక నిదర్శనం.

## చదువు తోపాటు క్రీడల్లో ప్రతిభ చూపాలి....!

**– డీఎస్పీ కె.రాజశేఖర రాజు**






**మిర్యాలగూడ,ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ):** యువత తమ ఉత్తమ భవిష్యత్తుకు మారుతున్న కాలానుగుణంగా విద్యను కొనసాగిస్తూనే ... మరోవైపు క్రీడల్లో ప్రతిప చూపుతూ విజయం సాధించాలని మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర రాజు అన్నారు. మిషన్ పరివర్తన్ –యువతేజం లో భాగంగా బుధవారం మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ స్థాయి కబడ్డీ క్రీడలను బుధవారం పట్టణంలోని క్లియోస్ స్పోర్ట్స్ అరేనా స్టేడియంలో నిర్వహించారు. క్రీడలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఆధునిక సాంకేతికత కు అలవాటు పడిన యువత కొందరు చెడు అలవాట్లకు బానిసలుగా మారి సమాజంలో నైతిక విలువలను కోల్పోయి,ఆన్ లైన్ బెట్టింగ్ లతో ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కుంగిపోయిబలవన్మరణాలకు పాల్పడుతూ తల్లిదండ్రులకు గర్భశోకం మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. మండల స్థాయిలో గెలుపొంది డివిజన్ పోటీలకు 11 జట్లు వచ్చాయని, వీరి లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా, రాష్ట్రస్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, సీఐలు నాగార్జున,వీరబాబు,జనార్దన్ గౌడ్,ఎస్ఐలు లోకేష్,సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు,గోపాలరావు, ట్రాఫిక్ ఎస్ఐ చల్ల శ్రీనివాస్ యాదవ్,పీడీలు వెంకటేశ్వర్లు, వెంకటరత్నం,శ్రీనివాస్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**నార్కట్ పల్లి ఫిబ్రవరి 12( ప్రజా జ్యోతి ):** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వీరాభిమాని బకరం జానీ జన్మదిన వేడుకలు బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, తెలుసూరి నరసింహ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంపటి శీను, ముక్కెర మహేష్, కొమ్మన బోయినరాజు, మట్టపల్లి నాగరాజు, చిలుక శీను, బద్దుల బిక్షం, కంబాలపల్లి లింగస్వామి, జిల్లాయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుగుడు రవి పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు ఆట వస్తువులు అందజేత

**మఠంపల్లి ఫిబ్రవరి 12(** మఠంపల్లి మండలంలోని లాలితండా గ్రామంలో ఉన్న అంగన్వాడీ స్కూల్ పిల్లలు ఆడుకోవడానికి మండల యువ నాయకుడు పరాశరం అయ్యప్ప ఆట వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,యువ నాయకులు భూక్యా బాలునాయక్,రంగా నాయక్, శంకర్ నాయక్,రవీందర్ బాబు,శంకర్,వినోద్ కుమార్, అంగన్వాడీ ఆయా, తదితరులు పాల్గొన్నారు.

